# ఓ జననీ! నీ పదమే

*రాగం: షడ్విధమార్గిణి* *తాళం: త్రిశనడ*

పల్లవి: ఓ జననీ! నీ పదమే నా శిరసుననూ
నీరజదళమై నేడు మెరసెనూ

*చరణం:*

1. ఈ నవనవ రాత్రుల గల పావనమహిమా
నా పెదవుల ఈ పదముల సాగెను వినుమా
నువు గదా! తెలివివీ శివసతీ లలామా!

2. ఆకసమున సాగరమున భూస్థలముననూ
నీ మెరపుల నీ నగవుల నీ సొగసులనూ
కనుగొనీ శుభమనీ మురిసితీ మరీనూ

3. లక్ష్మివి నువు - కాళివి మరి వాణివి జననీ!
నీ సరి తులతూగరు సురలో కరుణధునీ!
తెలియగా సచిదనందదవుగా భవానీ!